సీఐలకు సేవా పతకాలు

సీఐలు దేవేందర్, బాలాజీ వరప్రసాద్

మహబూబాబాద్, జూన్ 22: జిల్లాలో పని చేసే స్పెషల్ బ్రాంచ్ సీఐ బాలాజీ వరప్రసాద్, టౌన్ సీఐ పెండ్యాల దేవేందర్, ఏఆర్ కానిస్టేబుల్ ఏ వెంకన్నకు సేవా పతకాలు, ఏఆర్ ఏఎస్సై జీ వీరారెడ్డి, కేసముద్రం హెడ్ కానిస్టేబుల్ సదయ్యకు ఉత్తమ సేవా పతకాలను రాష్ట్ర పోలీస్‌శాఖ ప్రకటించింది. వీరందరికీ ఆగస్టు 15న హైదరాబాద్‌లో జరిగే పంద్రాగస్టు వేడుకల్లో పతకాలను అందించనున్నారు.

తెలంగాణ ఉద్యమకారుడు వెంకన్న మృతి

వెంకన్న (ఫైల్)

బయ్యారం, జూన్ 22: తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు గోపగాని వెంకన్న శనివారం అనారోగ్యంతో మృతి చెందాడు. మండల కేంద్రానికి చెందిన వెంకన్న పీడీఎస్‌యూ, సీపీఐ(ఎంఎల్) కార్యకర్తగా ఉన్నాడు. అనంతరం బీఆర్ఎస్ ఆవిర్భావం సందర్భంగా పార్టీలో చేరాడు. తెలంగాణ రాష్ట్రసాధన ఉద్యమంలో బయ్యారం జేఏసీలో బీఆర్ఎస్ నుంచి కమిటీ సభ్యుడిగా ఉద్యమాన్ని ఉధృతం చేయడంలో క్రియాశీల పాత్ర పోషించా డు. ఈ క్రమంలోనే 2012లో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడిగా పనిచేసి పార్టీ అభివృద్ధికి పాడుపడ్డాడు. కొంతకాలంగా రాజకీయాలకు దూరంగా ఉండగా, అనారోగ్యంతో మృతి చెందాడు. వెంకన్న మృతికి ఉద్యమకారులు గౌని ఐలయ్య, బుచ్చిరెడ్డి, వీరభద్రం, వెంకన్న ఉద్యమ స్ఫూర్తిని గుర్తు చేసుకొని దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

యువతి అదృశ్యం

శైలజ(ఫైల్)

గార్ల, జూన్ 22: యువతి అదృశ్యమైన ఘటన మండల కేంద్రంలోని సరిహద్దు తండాలో శనివారం జరిగింది. ఎస్సై జీనత్ కుమార్ కథనం ప్రకారం.. సరిహద్దు తండాకు చెందిన తేజావత్ శైలజ (21)ఈ నెల 20న ఇంట్లో చెప్పకుండా వెళ్లిపోయింది. కుటుంబ సభ్యులు బంధువులు, స్నేహితుల ఇంట్లో వెతికినా ఆచూకీ లభించలేదు. యువతి తల్లి గంగ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

చికిత్స పొందుతూ ఒకరి మృతి

డోర్నకల్, జూన్ 22: చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందిన ఘటన ముల్కలపల్లి గ్రామంలో శనివారం జరిగింది. హెడ్ కానిస్టేబుల్ కోటేశ్వరరావు కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన ఈ శ్రీను (50)ఆర్థిక ఇబ్బందులతో శుక్రవారం ఇంట్లో పురుగుల మందు తాగాడు. కుటుంబ సభ్యులు ఖమ్మం ఏరియా దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడి కుమారుడు సాయిరాం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

'విశ్వసమాజం' పోస్టర్ ఆవిష్కరణ

గార్ల, జూన్ 22: వరంగల్‌లో ఈ నెల 30న నిర్వహించనున్న విశ్వ సమాజం ఆవిర్భావ సభల పోస్టర్‌ను మండల కేంద్రంలోని బహుజన సాహిత్య వేదిక జిల్లా అధ్యక్షుడు వజ్రం నాగేశ్వరరావు శనివారం ఆవిష్కరించారు. విశ్వ, గుండా వెంకటరెడ్డి, షేక్ జానీ, రాములు, శ్రీనివాస్, యాకూబ్‌పాషా, అశోక్, నర్సింహారావు, సర్వర్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరాలి

రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క

అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న మంత్రి సీతక్క, పక్కన ఎంపీ బలరాంనాయక్, విప్, ఎమ్మెల్యేలు

మహబూబాబాద్, జూన్ 22: రేవంత్‌రెడ్డి సారథ్యంలో తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికీ అందేలా చూడాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమశాఖల మంత్రి సీతక్క అన్నారు. శనివారం ఐడీవోసీలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లాలోని వివిధ శాఖల అధికారులతో మంత్రి సమీక్షించి మాట్లాడారు. గ్రామాల్లో ప్రత్యేక అధికారుల ద్వారా పాలన అందుతుందని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. నిర్దేశించిన టార్గెట్‌లను సమయానుకూలంగా చేరుకోవాలని, అమ్మ ఆదర్శ పాఠశాలల్లో ఉత్తమ విద్యను అందించేందుకు ప్రత్యేక కృషి చేయాలన్నారు. ప్రతి పాఠశాలలో మత్తు పదార్థాలపై విద్యార్థులకు పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు. ఐటీడీఏ పరిధిలో మండల కేంద్రాల్లోని గురుకులాలు, ఏకలవ్య, ట్రైబల్ వెల్ఫేర్ వసతి గృహాల్లో, చుట్టూ పరిసరాల పరిశుభ్రతపై దృష్టి కేంద్రీకరించాలని వివరించారు. పంచాయతీ రాజ్, ఇంజినీరింగ్‌శాఖ ద్వారా అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఎక్కువగా పెండింగ్‌లో ఉన్న పనులకు సంబంధించిన కాంట్రాక్టర్లకు నోటీసులు జారీ చేయాలని స్పష్టం చేశారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో నాణ్యమైన ఆహారం అందించేందుకు కృషి చేయాలన్నారు. జిల్లాలో గంజాయి నిర్మూలనకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని, మత్తు పదార్థాల వినియోగం లేకుండా నిత్యం గస్తీ కాయాలన్నారు. పిల్లలపై దాడులు చేసే వారిపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో ఎంపీ పోరిక బలరాంనాయక్, మహబూబాబాద్, డోర్నకల్ ఎమ్మెల్యేలు భూక్యా మురళీనాయక్, జాటోత్ రాంచంద్రూనాయక్, ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు, ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్, డీఎఫ్‌వో బత్తిని విశాల్, రెవెన్యూ అదనపు కలెక్టర్ డేవిడ్, అదనపు ఎస్పీ జోగుల చెన్నయ్య, జడ్పీ ఇన్‌చార్జి సీఈవో నర్మద, పంచాయతీ రాజ్ ఎస్‌ఈ సురేశ్, అధికారులు పాల్గొన్నారు.

మరిపెడ: నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్

మృతుడి కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

మరిపెడ, జూలై 22: మండలంలోని తండాధర్మారం గ్రామానికి చెందిన అడవత్ వెంకన్న శనివారం అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే వెంకన్న మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు, ఎంపీపీ గుగులోత్ రాంబాబు, మాజీ ఎంపీపీ వెంకన్న, ఓడీసీఎంఎస్ మాజీచైర్మన్ మహేందర్‌రెడ్డి, జిల్లా మైనార్టీ నాయకుడు అయూబ్‌పాషా ఉన్నారు.

మంగపతిరావుకు పరామర్శ

చిన్నగూడూరు: మండలంలోని విస్సంపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు సంకినేని మంగపతిరావు గుండెకు వైద్యులు స్టంట్ వేశారు. అనంతరం సూర్యాపేటలో విశ్రాంతి తీసుకుంటున్న అతడిని శనివారం మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఎంపీడీవో సత్యనారాయణరెడ్డి, యాకూబ్‌పాషా ఉన్నారు.

బీఆర్ఎస్ కార్యకర్త బూరోకు..

నర్సింహులపేట: మండలంలోని జగ్గు తండా గ్రామపంచాయతీ వార్డు మాజీ సభ్యుడు అజ్మీరా బూరోను ఈ నెల 20న గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో తీవ్ర గాయాలయాయి. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ ఖమ్మం వెళ్లి అతడిని పరార్శించారు. ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని సూచించారు.

'ఏకశిల ఏంజిల్స్' గుర్తింపును రద్దు చేయాలి

మహబూబాబాద్, జూన్ 22 : ప్రభుత్వ విద్యాశాఖ ఆదేశాలను ఏకశిల ఏంజిల్స్ పాఠశాల బేఖాతర్ చేస్తున్నద ని, పాఠశాల గుర్తింపును రద్దు చేయాలని మహబూబాబాద్ ఎస్ఎఫ్ఐ నాయకులు కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్‌కు విజ్ఞప్తి చేశారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఏకశిల ఏంజిల్స్ పాఠశాలను వారు సందర్శించి, పాఠశాలలో అత్యధికంగా ఫీజులు వసూలు చేస్తున్న ప్రక్రియను పరిశీలించారు. అక్రమంగా పుస్తకాలపై అధిక ధర లు వసూలు చేస్తున్నారని, పలుమార్లు ఎస్ఎఫ్ఐ నాయకులు ఆందోళన చేశామని, కలెక్టర్‌కు వినతి పత్రం అందించామనారు. పూర్తిస్థాయిలో స్పందించి పాఠశాలపై తగిన చర్యలు తీసుకోకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఆందోళన చేస్తామన్నారు. జిల్లా కన్వీనింగ్ కమిటీ సభ్యులు గుగలోత్ సూర్యప్రకాశ్, గందసిరి జ్యోతీబసు, సింహాద్రి, రాకేశ్, వీరేందర్ పాల్గొన్నారు.

నీటి నిల్వతో వీధులు అధ్వానం

ప్రధాన రోడ్డుపై నిలిచిన వర్షపు నీరు

చిన్నగూడూరు, జూన్ 22: మండల కేంద్రంలోని వీధులు చినుకు పడితే చిత్తడిగా మారాయి. శనివా రం సాయంత్రం కురిసిన వర్షానికి దాశరథ సెంటర్ –గ్రామ పంచాయతీ రోడ్డు(పాత అంగడి)పై వర్షపు నీరు నిల్వడంతో అధ్వానంగా మారింది. దీంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గొల్లబజార్ బురదమయంగా మారి దుర్గంధం వెదజల్లుతున్నదని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి అంతర్గత రోడ్లకు మరమ్మతులు చేయించి వర్షాకాలంలో నీరు నిల్వకుండా చూడాలని మండల ప్రజలు కోరుతున్నారు.

బెల్లం పానకాన్ని ధ్వంసం చేస్తున్న ఎస్సై రవికుమార్, పోలీసులు

గుడుంబా స్థావరాలపై పోలీసుల దాడి

గంగారం, జూన్ 22 : ప్రభుత్వ నిషేధిత వ్యాపారాలు చేస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై రవికుమార్ హెచ్చరించారు. శనివారం మండల పరిధిలోని పుట్టల భూపతి తండాలో గుడుంబా స్థావరాలపై దాడులు చేశారు. వారి వద్ద నుంచి 120 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేసి, 10 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం గ్రామస్తులతో ఎస్సై మాట్లాడుతూ.. గుడుంబా తయారు చేసినా, అమ్మినా కఠిన చర్యలు తీసుకుంటామని, ప్రజలు ఆరోగ్యాలను పాడుచేసుకోవద్దన్నారు. గుడుంబా తయారీ, అమ్మకాలపై ఎటువంటి సమాచారం ఉన్నా తమకు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది నాగరాజు, రవి తదితరులు పాల్గొన్నారు.

'నీట్' దోషులను కఠినంగా శిక్షించాలి

గార్ల: సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాస్

గార్ల, జూన్ 22: నీట్ పరీక్ష దోషులను కఠినంగా శిక్షించాలని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు కట్టెబోయిన శ్రీనివాస్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యార్థుల భవిష్యత్‌తో కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం ఆడుకుంటుందన్నారు. పరీక్ష లీకేజీ సంబంధించిన దోషులను పట్టుకొని తక్షణమే శిక్షించాలన్నారు. డబ్బులు తీసుకొని లీకేజీలకు పాల్పడుతుంటే ప్రభుత్వాలు విద్యార్థులు జీవితాలతో ఆడుకుంటున్నయని మండిపడ్డారు. సమావేశంలో జంపాల వెంకన్న, రాగం రమేశ్, వీరన్న, భిక్షమయ్య, భీమ్లా పాల్గొన్నారు.

విద్యార్థుల భవిష్యత్‌ను గాలికి వదిలి..

కేసముద్రం: విద్యార్థుల భవిష్యత్‌ను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గాలికి వదిలేశాయని జాతీయస్థాయి క్రీడాకారుడు వాంకుడోత్ తరుణ్‌నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎందరో నిరుపేద విద్యార్థులు డాక్టర్ కావాలనే తల్లిదండ్రుల కలలను సాకారం చేసేందుకు కష్టపడి చదివితే ప్రభుత్వం పేపర్ లీకేజీ చేసి వారి భవిష్యత్‌ను నాశనం చేసిందని ఆరోపించారు. విద్యార్థుల భవిష్యత్‌తో చెలగాటం ఆడుతూ పేపర్ లీకేజీ చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

ఆన్‌లైన్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

అవగాహన కల్పిస్తున్న సీఐ సర్వయ్య

మహబూబాబాద్ రూరల్, జూన్ 22: ఆన్‌లైన్ మోసాలపై మహిళలు అప్రమత్తంగా ఉండాలని రూరల్ సీఐ సర్వయ్య అన్నారు. శనివారం పట్టణ శివారు అనంతారం రోడ్డులోని ఫార్మసీ కళాశాల విద్యార్థులకు సైబర్ క్రైమ్‌పై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. నేడు అత్యధికంగా సెల్ ఫోన్ వినియోగం పెరిగిందని, అందులో వచ్చే లింకులను ఓపెన్ చేయొద్దన్నారు. పాఠశాల, కళాశాలల్లో విద్యార్థులు ధైర్యంగా ఉండాలని, తమకు ఏదైనా ఆపద వస్తే వెంటనే 100కు డయల్ చేయాలన్నారు. మహిళతో చెడుగా మాట్లాడినా, ఈవ్ టీచింగ్ చేసిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో రూరల్ ఎస్సై దీపిక, ఏఎస్సై రమేశ్, కానిస్టేబుల్స్, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులు ప్రణాళిక ప్రకారం చదవాలి

విద్యార్థులతో మాట్లాడుతున్న డీఎస్‌సీడీవో బాలరాజు

డోర్నకల్, జూన్ 22: విద్యార్థులు ప్రణాళికా ప్రకారం చదవాలని డీఎస్‌సీడీవో బాలరాజు అన్నారు. శనివారం రాత్రి డోర్నకల్‌లోని ఎస్సీ వసతి గృహాన్ని ఆయన సందర్శించారు. విద్యార్థులతో మాట్లాడుతూ.. విద్యలో రాణిస్తే ఉజ్వల్ భవిష్యత్ ఉంటుందన్నారు. ప్రభుత్వ వసతి గృహంలో సకల సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. హాస్టల్‌లో అప్రమత్తంగా ఉండాలని, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. కార్యక్రమంలో డీఈవో రామారావు, నీతి అయోగ్ స్పెషల్ ఆఫీసర్ శ్రీనాథ్, మాజీ ప్లానింగ్ కోఆర్డినేటర్ విత్తనాల సుధాకర్, ఉపాధ్యాయుడు సతీశ్, వార్డెన్ వీరన్న పాల్గొన్నారు.

ప్రకటన

శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబాబాద్ బ్రాంచి వారి తరపున ఈ క్రింద తెలుపబడిన వాహనములు శ్రీరాం ఆటోమాల్‌లో బహిరంగ వేలములో ఉంచబడినవి.

VEHICLES FOR SALE

S.No.	Vehicle No.	Model	Discription
1	TS26T6399	2019	EICHER 11.14 FBT
2	TS07UH6479	2019	MAHINDRA MARAZZO-P
3	TS10UA9164	2016	MARUTI DZIRE TOUR DIESEL-P

మహబూబాబాద్ బ్రాంచి
Cell: 9949515791
Ph: 08719-298889

రైతులను సన్మానిస్తున్న వందేమాతరం ఫౌండేషన్ ప్రతినిధులు

దేశానికి రైతే రాజు కావాలి

తొర్రూరు, జూన్ 22: దేశానికి రైతే రాజు కావాలని వందేమాతరం ఫౌండేషన్ డైరెక్టర్ రవీంద్ర అన్నారు. శనివారం మండల కేంద్రంలోని నితిన్ భవన్‌లో ఏరువాక పౌర్ణమి రైతు పూజోత్సవం సేంద్రియ గోఆధారిత వ్యవసాయంపై వందేమాతరం ఫౌండేషన్ ఆదిగురు భారత సంఘం ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కల్పించారు. ప్రకృతి వ్యవసాయం, గో ఆధారతి ఉత్పత్తులను ప్రపంచానికి అందించాలన్నారు. గోపి మాధవ్ ఫౌండర్ ఏరువాక పౌర్ణమి సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన రైతులకు గో ఆధారిత నిపుణులు రంజాన్ రమేశ్, నాగభూషణం, కృష్ణారావు, కిరణ్‌కుమార్ అవగాహన కల్పించారు. అనంతరం రైతులను సన్మానించారు. రైతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

కేసముద్రం, జూన్ 22: మండల కేంద్రానికి చెందిన ఎర్రంశెట్టి వీరస్వామి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఆయన కుమారుడు అశోక్, కుటుంబ సభ్యులను శనివారం సమ్మిగౌడ్ ఫౌండేషన్ అధ్యక్షుడు చిలువేరు సమ్మయ్యగౌడ్ పరామర్శించారు. మృతుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట సామల నర్సయ్య, గాజుల రవి, వీరేందర్, పబ్బతి ప్రశాంత్, కొండేటి కళాధర్ ఉన్నారు.

చీకట్లో ఇసుక దందా..

- జాడలేని ఇరిగేషన్, మైనింగ్ అధికారులు
- రాత్రి అయితే మట్టి, ఇసుక అక్రమ రవాణా
- పట్టించుకోని సంబంధిత అధికారులు


గండ్లొని కుంటలో ఆర్ధరాత్రి జేసీబీతో మట్టిని ట్రాక్టర్‌లో నింపుతున్న సిబ్బంది

బొజ్జన్నపేటలో నిల్వ చేసిన ఇసుక డంప్

నర్సింహులపేట, జూన్ 22: మట్టి, ఇసుక అక్రమ రవాణాకు అడ్డూ అదుపూ లేకుండాపోయింది. 'మూడు పువ్వులు.. ఆరు కాయలు' అన్న చందంగా దందా వర్ధిల్లుతున్నది. రాత్రి అయితే మండల కేంద్రంలోని కొన్ని గ్రామాల్లో చెరువులు, కుంట ల మట్టితోపాటు ఆకేరు వాగులోని ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారని, పట్టించుకోవాల్సిన సంబంధిత అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు మండిపడుతున్నారు. దీంతో దొరికిందే చాన్స్‌గా ఎక్స్‌కవేటర్ సహాయంతో కుంటలో మట్టిని తరలించి అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. రాత్రి వేళల్లో ట్రాక్టర్ల మోతకు నిద్ర పట్టడం లేదని చెబుతున్నారు. మండల కేంద్రంలోని గుండ్లొనికుంటలో శుక్రవారం రాత్రి ఎక్స్‌కవేటర్‌తో వందల కొద్ది ట్రిప్పుల మట్టిని తొవ్వి తరలించారు. ఈ విషయంపై సంబంధిత ఇరిగేషన్ అధికారులకు తెలిపినా పట్టించుకోవడం లేదని రైతులు చెబుతున్నారు. ఇదిలా ఉంటే మరికొందరు ఆకేరు వాగులో ఇసుకను రాత్రి వేళ్లలో పోలీసుల కండ్లు గప్పి తరలిస్తున్నారని పేర్కొంటున్నారు. ఓ వైపు ట్రాక్టర్లపై కేసు నమోదు చేయడంతోపాటు ఇసుక డంపులను సీజ్ చేసినా వారి ప్రవర్తనలో మార్పు రావడం లేదని తెలిపారు. కొందరు సొంత పనుల పేరుతో ఇండ్లు, పొలాల వద్ద ఇసుక డంపులు ఏర్పాటు చేసినా రెవెన్యూ అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై తహసీల్దార్ నాగరాజు మాట్లాడుతూ.. రెవెన్యూ సిబ్బందితో ఇసుక నిల్వ ఉంచిన గ్రామాల్లో దాడులు చేసి సీజ్ చేస్తామన్నారు. మట్టి అక్రమ రవాణాపై చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామని ఇరిగేషన్ డీఈ రాజ్‌కుమార్ చెప్పారు.

వ్యవసాయ కార్మికుల కోసం సమగ్ర చట్టం చేయాలి

మహబూబాబాద్ రూరల్, జూన్ 22 : దేశంలోని 14 కోట్ల మంది వ్యవసాయ కార్మికుల కోసం సమగ్ర చట్టం చేయాలని సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ (ప్రజాపంథా) జిల్లా కార్యదర్శి పాయం చిన్న చంద్రన్న అన్నారు. శనివారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామీణ ప్రాంతంలో ఎంతో మంది వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారని, సరైన పనులు దొరక్క పట్టణాలకు వలస పోతున్నారని తెలిపారు. వారికి ప్రభుత్వం కనీస సౌకర్యాలు కల్పించాలన్నారు. నేటి ధరలకు అనుగుణంగా సమగ్ర చట్టం చేయాలన్నారు. సత్యం, జానకీ రాములు, కొమురయ్య, వెంకన్న పాల్గొన్నారు.

పంట రుణమాఫీ చేయాలి

గార్ల, జూన్ 22: రైతులకు రూ.2లక్షల పంట రుణమాఫీ వెంటనే చేసి, కొత్త రుణాలు అందించాలని అఖిలభారత రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి జీ సక్రు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో దోమలు విజృంభిస్తున్నాయని, ఈ ఏడాది సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్నందున వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, గ్రామాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో వీరభద్రం, మన్యానాయక్, మంగయ్య, భద్రాజీ, మంగీలాల్ తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043.
NTW-318953

WANTED

★Corel Draw, Photo Shop Designer M/F Sal: 20K, Office Clerk Female Calculation & Receptionist Sal: 15K, 2 No's Marketing Executives (Male) Sal: 18K. Near RTC X-Road, Pillar No. 34 & 35. 9849003504.
NT-97639

లీజు / కిరాయి

★ HNK, అదాలత నుండి K.L.N. రోడ్‌కు వెళ్ళే మెయిన్ రోడ్, (S.V.కాలనీ) రోడ్ నెం.5, 1st, 2nd, 3rd అంతస్థుల భవనం 1650Sft కిరాయికి/ లీజు ఇవ్వబడును. (న్యూ బిల్డింగ్) సంప్ర ।। 9502879612.
KMM_11687

HEALTH CARE

★ఆత్మీయ రిహాబ్ సెంటర్ యందు వృద్ధులకు మరియు పక్షవాతం, సర్జరీ తరువాత రికవరీ కోసం క్యాన్సర్ పేషంట్స్ కొరకు అవసరమగు 24 గం।।ల సేవలు అందించబడును. సంప్ర।। 6281476205, 9440325526
KMM_11679

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

ఇండ్ల నిర్మాణానికి అనుమతివ్వాలి

కేసముద్రం, జూన్ 22: మండలంలోని మహమూద్‌పట్నం గ్రామంలో ప్రభుత్వం నిరుపేదలకు ఇచ్చిన స్థలంలో ఇండ్లు నిర్మించుకోవడానికి అనుమతి ఇవ్వాలని కోరుతూ లబ్ధిదారులు శనివారం కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. తాము ఇండ్లు నిర్మించుకుంటున్న తరుణంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ నాయకుల ఒత్తిడితో అధికారులు నిర్మాణ పనులను నిలిపివేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు ఇండ్లు నిర్మించుకొనేందుకు అనుమతి ఇవ్వాలని వారు కోరారు. కార్యక్రమంలో లకావత్ నరేశ్, భూక్యా రమేశ్, బోడ విజేందర్, జాటోత్ యాకు, వాంకుడోత్ సోమ్లా, లకావత్ శ్రీకాంత్, వెంకన్న ఉన్నారు.

భౌతిక శాస్త్రంలో వేణుగోపాల్‌కు డాక్టరేట్

మహబూబాబాద్ రూరల్, జూన్ 22: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భౌతిక శాస్త్ర అధ్యాపకుడు రెడ్డివారి వేణుగోపాల్‌కు ఉస్మానియా యూనివర్సిటీ నుంచి ఫిజిక్స్ విభాగంలో డాక్టరేట్‌ను పొందాడు. ప్రొఫెసర్ చింతపట్ల శ్రీనివాస్ పర్యవేక్షణలో పాలీవినైల్ ఆల్కహాల్ మ్యాట్రిక్స్‌ధారిత నానోకంపోసైట్ల తయారీ లక్షణీకరణ పరిశోధనకు డాక్టరేట్ అందించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా డిగ్రీ కళాశాల అధ్యాపకులు వేణుగోపాల్‌కు అభినందనలు తెలిపారు.


కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందిస్తున్న మిత్రులు

స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయం

గూడూరు, జూన్ 22: మండలంలోని ఛక్రుతండాకు చెందిన మాల్లానాయక్ వారం రోజుల క్రితం అనారోగ్యంతో మృతిచెందాడు. అతడికి భార్య, ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉండగా, అతి పేదరికంతో జీవిస్తున్నారు. గ్రామంలో, స్నేహితులతో సౌమ్యుడిగా ఉండే మల్లానాయక్ మృతి చెందడంతో అతడితో కలిసి చదువుకున్న స్నేహితులు సామూహికంగా రూ.85,409లను సేకరించి శనివారం బాధిత కుటుంబానికి అందజేశారు. మాల్లానాయక్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని, పిల్లలను గురుకులాల్లో చదివించాలని కోరారు. కుమార్, దేవ, చందర్, సుందర్, కోట్యా, వనిత, మంగీలాల్, సంపత్, సాంబయ్య, వీరన్న, భిక్షపతి, అనిల్, భోజ్యా, అశోక్, సురేశ్, ఈశ్వర్, సునీత పాల్గొన్నారు.

286 మంది పండితులకు ఉద్యోగోన్నతులు

మహబూబాబాద్ రూరల్, జూన్ 22 : జిల్లాలోని వివిధ మండలాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో విధులు నిర్వర్తిస్తున్న 286 మంది పండిట్లకు ఉద్యోగోన్నతి లభించినట్లు ఆర్‌యూపీపీటీయూ (రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్) జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి మడిపల్లి రమేశ్, కొలిపాక శ్రీనివాస్ తెలిపారు. శనివారం పట్టణంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. తెలుగులో 130 మందికి, హిందీలో 110, పీఈటీలో 46 మంది ఉద్యోగోన్నతి పిందినట్లు పేర్కొన్నారు. 20 ఏండ్ల సమస్య పరిష్కారమైందని, నేడు పండిట్లందరూ హైస్కూల్ స్థాయిలో విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

నియోజకవర్గ దివ్యాంగుల కమిటీ ఎన్నిక

తొర్రూరు, జూన్ 22: నియోజకవర్గ దివ్యాంగుల కమిటీని శనివారం ఎన్నుకున్నారు. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి ఝాన్సీరెడ్డి ఆదేశాల మేరకు తొర్రూరులోని పాలకేంద్రం వద్ద నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా శివరాత్రి సుగుణమ్మ, ప్రధాన కార్యదర్శులుగా గద్దల స్వామి, గాదరి యాదగిరి, ఉపాధ్యక్షుడిగా గుగులోత్ శ్రీనివాస్, కోశాధికారులుగా భూక్యా వెంకన్న, కుక్కల విక్రం, సోషల్ మీడియా, మీడియా ఇన్‌చార్జిగా ముసుగు శోభన్, సలహాదారులుగా ఎడమ రామకృష్ణ, పులి సోమరాములు ఎన్నికయ్యారు. దివ్యాంగులు పాల్గొన్నారు.

రేపు స్పోర్ట్స్ స్కూళ్లలో ఎంపిక పోటీలు

మహబూబాబాద్ రూరల్/ తొర్రూరు/ కురవి/ కేసముద్రం/ నెల్లికుదురు/నర్సింహులపేట/ దంతాలపల్లి జూన్ 22: తెలంగాణ క్రీడా పాఠశాలలు హైదరాబాద్, హకీంపేటలోని స్కూళ్లలో ప్రవేశాల కోసం మండలాల స్థాయిలో ఎంపిక ఉంటుందని జిల్లా యువజన క్రీడల అధికారి బీ అనిల్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 25న పట్టణంలోని ఎన్టీఆర్ స్టేడియంలో ఎంపిక ఉంటుందన్నారు. సమాచారం కోసం 8106343229 నంబర్‌లో సంప్రదించాలని పేర్కొన్నారు.

వివిధ మండలాల్లో..

స్పోర్ట్స్ స్కూల్‌లో ప్రవేశం కోసం ఎంపిక పోటీలు అన్ని మండల కేంద్రాల్లో నిర్వహించనున్నట్లు జిల్లా యువజన, క్రీడల అధికారి అనిల్ తెలిపారు. 2024–2025 సంవత్సరానికి 2015 సెప్టెంబర్ ఒకటి నుంచి 2016 ఆగస్టు 31 మధ్య జన్మించిన బాల బాలికలకు 4వ తరగతిలో ప్రవేశం కోసం డివిజన్ కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలో ఎంఈవో ఎంపికలు ఉంటాయన్నారు. మండల స్థాయిలో ఎంపికైన వారు జిల్లా స్థాయిలో ఈ నెల 29న మహబూబాబాద్‌లోని ఎన్టీఆర్ స్టేడియంలో జరిగే ఎంపిక పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఇందులో అర్హత సాధించిన 20 మంది బాలురు, 20 మంది బాలికలు జూలై 29 నుంచి రాష్ట్రస్థాయిలో పాల్గొంటారని తెలిపారు. పాల్గొనే విద్యార్థులు తమ వెంట జనన, కుల ధ్రువీకరణ పత్రం, స్టడీ సర్టిఫికెట్, 3వ తరగతి ప్రోగ్రెస్ రిపోర్ట్, ఆధార్ కార్డు రెండు సెట్ల జిరాక్స్‌లు, 5 పాస్ ఫొటోలు తీసుకొని రావాలన్నారు.